# డాక్టర్! డాక్టర్!

శ్రీమతి రేవూరి రేవంత



బొంబాయి మెయిల్లో సెకండ్క్లాసు బండిలో నిద్రపోకుండా కూర్చున్నాడు డాక్టర్ ప్రభాకర్. అర్ధరాత్రి దాటిన వెనుక కమలాపురం స్టేషను రాగానే ప్రభాకర్ దిగాడు, డాక్టర్ బ్యాగ్, తోలు పెట్టెతో ప్లాట్ఫారం నిర్మానుష్యంగా వుంది. మినుకు మినుకు మని వెలిగే స్టేషన్ దీపాలు అంధకారాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి. మూడు నిమిషాలు ఆగి మెయిల్ వెళ్ళిపోయింది ఏవైపు చూచినా ఒక్క కూలీ కూడా కనబడలేదు అక్కడ ప్రయాణీకు లింకెవ్వరూ దిగినవారులేరు టిక్కెట్టు కలెక్టరుకు తన టిక్కెట్టు ఇచ్చి ప్రభాకర్ అడిగాడు, హాస్పిటల్ ఎంతదూరంలో ఉందని

"సుమారు రెండు మైళ్ళు, మీరు క్రొత్తగా వచ్చిన డాక్టరను కుంటాను"

"అవును రేపు ఉదయమే చార్జి పుచ్చుకోవాలి ఇదివరకున్న డాక్టర్ అకస్మాత్తుగా లీవు తీసుకొని వెళ్లిపోయినందువల్ల"

"మీరు ఈ రాత్రి స్టేషన్లోనే వుండుకొని రేపు తెల్లవారిన తర్వాత పోవచ్చునే"

"ఎందుకు— రెండు మైళ్ళు నడవలేనా!"

"అది కాదుసార్ వూరు చేరడానికే మైలు నడవాలి పక్కా రస్తాలేదు కాలి బాట పొలాలు దాటుకొని వెళ్ళాలి ఇవి చీకటి రోజులు"

"అంతగా దారి కనబడక పోతే టార్చి వుంది నా వద్ద"

"మీ యిష్టం"

ప్రభాకర్కు ముప్ఫయి ఏండ్లు కూడా వుండవు. సన్నగా పొడుగ్గా ఉంటాడు మంచి ఆరోగ్యం, బలం యవ్వనోత్సాహం ఉన్నాయి వృత్తిలో వృద్ధికి రావాలనే కోరిక వివాహం కాలేదు అనుభవం తక్కువైనా సాహసం ఎక్కువ

స్టేషన్ ఆవరణ దాటి పొలాల ప్రక్కన కనిపిస్తున్న బాట పట్టాడు వీస్తున్న చల్లని గాలి హాయిగా వుంది నడుస్తుంటే స్టేషన్ మరుగైంది. దూరంలో కొండలు కనిపిస్తున్నాయి, పెద్ద కోటల్లాగ కొంతదూరం పోయిన వెనుక నక్కల అరుపులు వినవచ్చాయి అప్పుడప్పుడు గబ్బిలాలు ఒక చెట్టునుంచి ఇంకొక చెట్టుకు ఎగురుతూ చేసే వికృత శబ్దాలు కర్ణకఠోరంగా ఉన్నాయి

పొలాలు దాటినాక పోరంబోకు భూములు ఎగుడు దిగుడుగా వున్నాయి బాట కూడా అలాగే వుంది నడక వేగం తగ్గించాడు రయ్యని వీచే గాలిలో చెట్ల కొమ్మలు రాక్షసులు తలలాడిస్తున్నట్లు తోచింది ప్రభాకరుకు టికెట్ కలెక్టరు సలహానే మేలనిపించింది అయితే మళ్ళీ ఇప్పుడు స్టేషన్కు వెళ్ళడం వృధా, సిగ్గుచేటు

ఉన్నట్టుండి తన వెంబడి ఎవరో వస్తున్నట్లనిపించింది అతనికి తిరిగి చూచాడు ఎవ్వరూ లేరు తన చిత్తభ్రమకు నవ్వుకొన్నాడు కొంత దూరం వెళ్ళి మధ్యన పారుతున్న చిన్న సెలయేటిని దాటి పోయాడు

"డాక్టర్ డాక్టర్" స్త్రీ కంఠధ్వని స్పష్టంగా వినిపించింది ఏవైపునుంచి ఆ ధ్వని వచ్చిందో తెలియలేదు చుట్టూ చూచాడు ఎవరూ కనబడలేదు. నిలిచాడు. తన మతి చలించింది కాబోలు.

# నొప్పిని త్వరగా తొలగించడానికి మాత్రమే 'ఆస్ప్రో' మైక్రోఫైన్‌డ్ కాబడినది

క్రొత్త మైక్రొఫైన్‌డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది.




బిళ్ళలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది— అందువల్ల మీరు, నొప్పి తగ్గడానికి చాలాసేపు ఆగాలి.




ఇది మైక్రొఫైన్‌డ్ చెయ్యబడుట వలన, ప్రతీ, క్రొత్త మైక్రొఫైన్‌డ్ 'ఆస్ప్రో' బిళ్ళలోను ఇంచు మించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, అది అతి త్వరగా ఇమిడి. అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

వీటి కోసం క్రొత్త మైక్రొఫైన్‌డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు.

క్రొత్త మైక్రొఫైన్‌డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.




మోతాదు:
పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి.
పిల్లలకు: ఒక బిళ్ళ.

## క్రొత్త మైక్రొఫైన్‌డ్ 'ఆస్ప్రో'
## అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

A.G. 32-68 TL

నికోలస్ తయారు


# డాక్టర్! డాక్టర్!

ఏదైనా మృగం అరుపు అలా వినిందేమో.

"డాక్టర్ డాక్టర్" మళ్ళీ. సందేహం లేదు. ఎవరో పిలుస్తున్నారు. ఎవరు? సమీపంలో కాపరం వున్న కాపువడుచేమో? వింతగా అమానుషంగా ఉంది.

"డాక్టర్ మళ్ళీ వచ్చావా నాకోసరం!"

ప్రభాకర్ గుండె ఒక క్షణం ఆగింది. పిదప దడదడ కొట్టుకుంది. అతనికి సహజంగావున్న ధైర్యం తగ్గిపోతూ వుంది. ఈ విపరీత సంఘట నాన్ని మనసు ఎదుర్కొనలేకపోయింది. వణుకు తున్న కాళ్ళతో ప్రయాణం సాగించాడు, గత్యంతరం లేక.

పది అడుగులు వేశాడు. అప్పుడు తనకు కన బడిన దృశ్యం ఇంద్రియాల్ని స్తంభింపజేసింది. నోట తడి ఆరిపోయింది. అతనికి కొంతముందుగా ఒక స్త్రీ ఆకారం నడుస్తున్నది చూచాడు. అది ఒక ఆకారమే— నిజమైన స్త్రీ కాదనే అభి ప్రాయం రూఢి అయింది. తెల్లచీర— తెల్లరవిక— తల విరబోసుకొంది. ప్రభాకర్ దృష్టి ఆ యాకా రంతో లగ్నమైపోయింది. చలించలేదు. దానివెంబడి యంత్రం ల్లాగ నడిచాడు. ముందు, వెనక, ఇరు పక్కల ఏమున్నది చూడలేకపోయాడు. ఈవిధంగా ఎంతదూరం నడిచాడో తెలియదు. తటాలున ఒక వికటాట్టహాసం చేసింది ఆ వ్యక్తి. చటుక్కున నిలిచాడు. ముందు చూచాడు. రాత్రి మూడు జాములు గడిచినందున వ్యాపించిన మసక వెలు తురులో కనబడింది ఒక పెద్ద గొయ్యి. మూడు నాలు గడుగులు వేసిఉంటే ఆ గోతిలో పడి ఉండే వాడు.

చైతన్యం కలిగిందతనికి. ఆ స్త్రీ ఆకారం అదృశ్య మైంది. బుద్ధి స్వాధీనానికి వచ్చింది. ఆ వ్యక్తి ఒక దెయ్యమని స్ఫురించింది. ఇంతవరకు అతనికి దెయ్యాలంటే నమ్మకం లేదు. సైన్సు విద్యార్థి— డాక్టరూ అయిన అతనికి దెయ్యమనేది ప్రకృతి విరుద్ధం. మతి భ్రమణ మూఢవిశ్వాసంతో చేరి సృషించిన అమానుష స్వరూపం. చీకట్లో త్రాడు తొక్కి సర్పమనే భ్రాంతి వంటిది, అని తర్కించే వాడు, అపహసించేవాడు. షేక్స్పియర్ హామ్లెటు నాటకంలో హామ్లెట్ తండ్రి దెయ్యం కనబడి మాట్లాడుతుంది. ఆ నాటకం మూడు వందల సంవత్సరాలకు పూర్వం వ్రాసింది. ఆ కాలంలో శాస్త్రజ్ఞానం సంకుచితంగా ఉండడంవల్ల అప్పటి వాళ్ళకి దెయ్యాలంటే నమ్మకం వుండేది. ఇలా సమర్థించేవాడు.

ఒక విషయం గాఢంగా మనస్సుకు తగిలింది. దెయ్యాలు తెల్లవారితే అదృశ్య మవుతాయి అని ప్రతీతి. తనకు కనబడిన ఆకారం సహా అలాగే అదృశ్యమైంది. సంశయాంకురాలు చిగిరించినాయి.

వెలుతురుతోనే పోయిన ధైర్యం మెల్ల మెల్లగా వచ్చింది. భీతిచేత ముఖానికి పట్టిన చెమట చేతి రుమాలుతో తుడుచుకొని వడిగా నడవ నారం భించాడు. ఆరు ఘంటలకు వూరు చేరాడు.

దారిలో కాఫీ త్రాగి హాస్పిటల్ చేరేసరికి ఏడు దాటింది గేటు తెరిచి లోపల ప్రవేశించాడు. వరాండాలో ఒక ముసలివాడు పరధ్యాన్నంతో కూర్చున్నాడు ప్రభాకర్ని చూడగానే అదిరిపడి లేచాడు చేతనున్న డాక్టరు బ్యాగ్వల్ల ఇతనే కొత్త డాక్టరని గ్రహించాడు

"డాక్టర్ బాబూ. ఇంత త్వరగా వస్తారని అనుకోలేదు ఏమీ తోచకుండా కూలబడ్డాను"

"అందుకనేనా అలా అదిరిపడ్డావు" ముసలి వాడు తక్షణమే బదులు చెప్పలేదు కొంతసేపటికి చెప్పాడు.

"కావండీ, మిమ్మల్ని చూచి ఒకప్పుడు ఇక్కడ డాక్టర్గా వుండిన మాధవరావుగారని భ్రమ పడ్డాను. అచ్చం తమలాగే వుండేవారు ఆయన.

"నీ వెక్కడ ."

"నేను హాస్పిటల్ నౌఖర్ని డాక్టర్గారిక్కూడా నౌఖరన్నట్లే. ఈ ఆసుపత్రి పెట్టినప్పటి నుంచీ పని చేస్తున్నాను."

"నీ పేరు"

"రంగయ్యండి. పెద్దవాళ్ళు, బాగా ఎరిగిన వాళ్ళు రంగడూ అని పిలుస్తారు. మా అమ్మ రంగా అనేది.

"నేను రంగయ్యా అనే పిలుస్తాను."

"చిత్తం బాబూ రండి. ఇదో ఈ గది రోగులు కూర్చోడానికి. ఇటువైపుది డిస్పెన్సరీ కంపౌండర్ తొమ్మిదింటికి వస్తాడు. అయిదు, అయిదున్నరకు వెళ్ళిపోతాడు. కాన్పు కేసులుంటే మిడ్వైఫ్ రాగమ్మ వస్తుంది. ఆ లోపలి గది డాక్టర్ రోగుల్ని పరీక్ష చెయ్యడానికి. అదో ఆవెనకటి భాగం డాక్టర్గారు నివసించడానికి. వెళ్ళండి. నేను తెస్తాను పెట్టె స్నానానికి నీళ్ళు పెడతాను."

"సరే, పేషంట్లు అంటే రోగులు ఎప్పటి నుంచి వస్తారు."

"తొమ్మిదింటి నుంచి పదకొండు వరకు మళ్ళీ మూడు నుంచి అయిదు వరకు అవసరం వుంటే ఎప్పుడు పడితే అప్పుడే."

"ఓ బోలెడు టైముంది."

ప్రభాకర్ సూటుబూటు తీసి స్నానం చేసి ధోవతీ జుబ్బా ధరించాడు. రంగయ్య చూచి, "ఇలాగే వుండేవారు డాక్టర్ మాధవరావుగారు కూడా. అంతా అదే పోలిక."

"ఈ వూళ్ళో పెద్దవాళ్ళెవరు రంగయ్యా నీకందర్నీ తెలిసే వుంటుంది."

"ఆహా, పట్టాభిరామరెడ్డిగారు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు. అయిదారుగురు వకీళ్ళున్నారు. వాళ్ళల్లో గొప్ప ప్లీడరు శంకరంగారు సుబ్బయ్యసెట్టి పెద్దవర్తకుడు రాజశేఖరరెడ్డి అనే ఆయన ఉండేవాడు ఈ వూళ్ళో ముప్పాతిక భూములు ఆయనవే చాలా పెద్దమనిషి పాపం అకస్మాత్తుగా ఆయన భార్య చనిపోగానే కడపకు వెళ్ళిపోయాడు"

"ఈ వూళ్ళో ఏమైనా విశేషాలున్నాయా, రంగయ్యా"

"అంటే ఏం బాబు"

"దెయ్యాలున్నాయా?"

"అదేమిటి బాబూ. నేనెప్పుడూ చూడలేదు. చెప్పుకుంటారు రాత్రిళ్ళ ఒకమ్మాయి దెయ్యం చూచామని కొందరు రైతులు అయితే వాళ్ళ నేమీ చెయ్యలేదు ఎందుకండీ ఈమాటలు"

"అబ్బే, ఊరికే అడిగాను అంతే" అని తేల్చేశాడు ప్రభాకర్ మనసులో మాత్రం ఆందోళన పుట్టింది, తాను చూచిన ఆకారం ఒక అమ్మాయిదే.

కొందరు రోగులు వచ్చి మందు పుచ్చుకొని వెళ్ళారు. రాత్రి అనుభవం మరిచిపోయాడు.

భోజనం చేసి సిగరెట్టు కాలుస్తూ వుంటే పట్టాభిరామరెడ్డి వచ్చాడు. అదీ ఇదీ మాట్లాడుకున్నారు.

"ఏమండీ ఈ వూళ్ళో దెయ్యాలున్నాయా."

"ఆ గొడవ మీకెందుకండీ. మీరు డాక్టర్లు. ఇవన్నీ నమ్ముతారా."

"ఆధారం వుంటే ఏదైనా నమ్ముతాము, పుక్కిటి పురాణమయితే నవ్వి ఉరుకుంటాము"

"మావాడే రాజశేఖరరెడ్డి ఉండేవాడు ఈవూళ్ళో. అతని భార్య హఠాత్తుగా మరణించింది. ఆత్మహత్య చేసుకుందని అంటారు. కారణం నిర్ధారణ కాలేదు. ఆవిడ దెయ్యాన్ని చూచామంటారు. తెల్ల చీర కట్టుకుని తల విరబోసుకుని ఉంటుందట. డాక్టర్ డాక్టర్ అనిపిలుస్తూ తిరుగుతుంటుందట."

ప్రభాకర్ గుండె కొట్టుకుంది ఆ ప్రస్తావన మార్చేశాడు కొంతసేపుండి రెడ్డి సెలవు తీసుకున్నాడు

ఆరాత్రి భోజనం చేసి పడకగదిలో కూర్చుని ప్రభాకరు సిగరెట్టు తర్వాత సిగరెటు కాలుస్తూ వచ్చాడు. నిద్ర చింతనే లేదు. రంగయ్యని వరాండాలో పండుకోమన్నాడు. వాడూ నిద్రపోలేదు. బీడీ కాలుస్తూ గోడనానుకొని కూర్చున్నాడు.

ప్రభాకర్ పత్రికలూ పుస్తకాలు చదవడానికి ప్రయత్నించాడు కాని మనసు పోలేదు ఆవైపు లేచి తలుపు తెరిచి చూచాడు. రంగయ్య మేలు కొన్నాడు.

"రంగయ్యా!"

"బాబూ."


"నాకు నిద్ర రావడంలే చదువుకోడానికి విసుగ్గా వుంది ఉదయం రాజశేఖరరెడ్డి భార్య కథ చెప్పావు అయితే పూర్తిగా చెప్పలేదని తోచింది. నీకంతా తెలిసే వుంటుంది. వినాలనని వుంది. చెప్పు"

"అదెందుకు లెండి"

"ఏం ఫరవాలేదు. నీవు చెప్పావని ఎవరితోనూ చెప్పనులే"

"సరే మీ ఇష్టం."

రంగయ్య చెప్పిన కథ ఇది రాజశేఖరరెడ్డిది పేరుపోయిన వంశం. మంచి భూస్థితి—ఇతర ఆస్తి, మర్యాదస్తుడు, మొదటి భార్య సంతానం లేక చనిపోయిన వెనుక చాలాకాలం మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. ఆఖరికి అతని అక్క పట్టుపట్టి తన కూతుర్నిచ్చి పెండ్లి చేసింది. చక్కని అమ్మాయి. పేరు కస్తూరి. భర్త కన్నా ఇరవై యేండ్లు చిన్నది. రెడ్డి భార్యను ఆశతో చూచుకునేవాడు. ఆవిడ కూడా భక్తితో అనుకూలంగా మెలిగేది. కాపరానికి వచ్చి నాలుగేండ్లయినా సంతానం కలగలేదు. ఇలా ఉండగా రెడ్డికి ప్రమాదమైన జబ్బు వచ్చింది. న్యూమోనియా. అప్పుడు హాస్పిటల్ డాక్టర్ మాధవరావు. దాదాపు ముప్ఫయి ఏండ్లు. అయినా చాలా తెలివిగలవాడు. ఇంటికి వచ్చి పరీక్ష చేసి ఇంజెక్షన్లు మందులు ఇచ్చి గండం దాటించాడు. కాని పూర్తిగా ఆరోగ్యం కలిగ



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాత్
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL 327 TEL



ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య నగరాల
లోను మా ఏజెంట్లు కలరు.
మద్రాసు, బళారి, హాస్పేట, బరంపురం, కటక్, ఖర్గపూరు, కలకత్తా, జంషెడ్‌పూరు, సింద్రీ, ధన్‌బాద్, నాగపూర్‌లలోను మా ఏజెంట్లు కలరు
PRABHAT

# డాక్టర్! డాక్టర్!

లేదు. ఇంకా కొన్నినెలలు జాగ్రత్తగా మందులు పుచ్చుకోవడం అవసరమని చెప్పాడు. నౌఖర్నని పంపితే మోతాదు అవి సరిగ్గా అర్థం చేసుకోలేరు మీరే వస్తే బాగుంటుందని రెడ్డి భార్యకు సూచించారు ఇదంతా రంగయ్యకు తెలుసు తానూ డాకర్ వెంబడి రెడ్డి ఇంటికి పోయేవాడు గనుక

కస్తూరి రెండు రోజుల కొకసారి హాస్పిటల్‌కు మందుల కోసరం శ్రద్ధగా వచ్చేది కొన్నిరోజుల తర్వాత రాగానే మందు ఇచ్చి పంపకుండా లోపలి గదిలోకి తీసుకొనిపోయి ఏవో మాటలాడి పంపేవాడు నవ్వుకునేవారు, వాదనలో పడేవారు కస్తూరి హాస్పిటల్ వదిలి వెళ్లేటప్పుడు ఆవిడ ముఖంలో ఒక విధమైన ఉల్లాసం, సంతోషం కనబడేది అనుమానం బయలుదేరింది లోకం నోరు మూయడం అసాధ్యం కదా అందులో చిన్నఊరు అతి రహస్యం బట బయలు, డాకరుకూ కస్తూరికీ సంబంధం ఉందని రెడ్డి నౌఖర్లు సహా గుసగుసలాడడం రంగయ్య చెవిని పడ్డది అతనికీ సందేహం కలిగింది కాని ఏమి చెయ్యగలడు. డాకర్ తన యజమాని ఆవిడ గొప్పవారి భార్య క్రమేపి పరిచయం హద్దు మీరినట్లు కనబడింది రంగయ్యకు హాస్పిటల్ నుంచి వెళ్లేటప్పుడు ఆవిడ వైఖరి అనుమానాన్ని బలపరిచింది తలవెంట్రుకలు చెదిరి వుండడం, చీరనలిగి ఉండడం బొట్టు చెరిగి పోవడం

రెడ్డికి సహా అనుమానం కలిగి వుంటుంది ఊళ్లో అనుకునే మాటలు అతని చెవులకు అందకుండా వుంటాయా, అయినా భార్య హాస్పిటల్‌కు పోవడానికి అడ్డు పెట లేదు.

మూడు మాసాలు గడిచినాయి ఒకరోజు డాకర్‌కు కస్తూరికి పెద్ద వాగ్వివాదం జరిగింది రంగయ్య విన్నాడు ఎందుకో తెలియదు కస్తూరి వెళ్లేటప్పుడు ఆవిడ కండ్లల్లో నీళ్లు నిండింది చూచాడు రంగయ్య ఏదో విపరీతంగా పరిణమించింది వీళ్ళ పరిచయం అనుకున్నాడు ఆమర్నాడే వచ్చింది కస్తూరి ఆలస్యంగా, ఎవ్వరూ లేనప్పుడు డాకర్ ఏదో ఇంజెక్షన్ ఇచ్చి పంపేశాడు అదే ఆఖరు రోజు, ఆతర్వాత కస్తూరి హాస్పిటల్‌కు రానేలేదు

ఆరాత్రి కస్తూరి తీవ్రమైన జ్వరంతో పిచ్చిగా మాట్లాడుతూ వున్నదని కబురు వచ్చింది విసుగుతో డాకర్ మాధవరావు వెళ్లాడు స్పృహ లేకుండా ఉండడానికి ఇంజెక్షన్ ఇచ్చి వచ్చాడు మర్నాడు రక్తస్రావం ప్రారంభమై నిలవకుంటే మిడ్‌వైఫ్‌ను పిలిచారు ఆమె పరీక్షించి రెడ్డితో చెప్పింది కస్తూరి గర్భవతియని, గర్భం కరిగిపోయినందున ప్రమాదమైందని రెడ్డి ఈ మాట ఎవ్వరితో చెప్పవద్దన్నాడు ఆమె తర్వాత ఎప్పుడో ఈ విషయం రంగయ్యతో చెప్పింది కస్తూరి స్మరణ రాకుండానే పరలోకానికి వెళ్ళిపోయింది ఇది జరిగిన వారంలో మాధవరావు సెలవు పెటి ఊరు విడిచిపోయి ఇంకో హాస్పిటల్‌కు బదిలీ అయినాడు ఆ కస్తూరే దెయ్యమైందని అనుకుంటారు.

"రంగయ్యా, నీ వెప్పుడైనా చూచావా ఈ.. దయ్యాన్ని" సంకోచంతో అడిగాడు ప్రభాకర్

"లేదు బాబూ చెప్పుకోగా విన్నాను డాకర్ డాకర్ అని పిలుస్తూ తిరుగుతుందని"

ప్రభాకర్‌కు తన డాకర్ బ్యాగ్ జ్ఞాపకానికి వచ్చింది

"అయితే నాకు పూర్వం ఈ హాస్పిటల్‌కు వచ్చిన డాకర్లు ఎవరైనా చూచారా"

"లేదండీ వాళ్ళందరు బాగా వయసు చెల్లిన వాళ్ళు భార్యా బిడ్డలతో ఉండేవాళ్ళు"

ప్రభాకర్ కెందుకో ఒడలు ఝల్లుమనింది. రంగయ్య తనను చూడగానే డాకర్ మాధవరావు అని భ్రమపడ్డాడు అదే వయస్సు పోలికలూ అవే అన్నాడు

"రంగయ్యా, ఇంకొక్కటి అడుగుతాను. ఆ అమ్మాయి చనిపోవడం మాధవరావు వల్లనేనా"

"ఎలా చెప్పను బాబూ ఆయన డాకరు నేను నౌఖర్ని డాకర్ మీద అంత అపవాదు వేయగలనా"

"పోనీ ఊళ్లో ఏమనుకునేవారు" రంగయ్య పలకలేదు

"భయంలేదు చెప్పు"


"డాకర్ గారి వల్లనే ఆవిడెకు గర్భం వచ్చిందని, దాన్ని కరిగించడానికి ఏదో ఇంజెక్షన్ ఇచ్చాడని, అది ప్రమాదం చేసి, తుదకు ప్రాణానికే అపాయం కలిగిందని అనుకునేవారు"

"మరి ఆవిడ భర్త మాదవరావు మీద ఏమీ చర్య తీసుకోలేదా"

"లేదండి అలా చేస్తే ఆయన కెంత అవమానం రాజశేఖరరెడ్డి గారిది పేరుప్రతిష్ఠగల్ల కుటుంబం ఆయన భార్య తప్పు కోరులో చెప్పుకుంటారా అయినా ఏమి ప్రయోజనం. పోయిన మనిషి మళ్ళీ వస్తుందా"

రంగయ్య ఆవలించాడు పాపం నిద్ర వస్తున్నట్లుంది అని గ్రహించి ప్రభాకర్ "రంగయ్యా చాలా ఆలస్యమైంది పడుకో" అని చెప్పి గది తలుపు గడియ వేసుకొని దీపం ఆర్పి మంచం మీద మేను వాల్చాడు కానీ నిద్ర పట లేదు

హాస్పిటల్ గడియారం పన్నెండు కొటింది. ఒక్కొక్క గంట లెక్కపెటాడు ప్రభాకర్. అర్ధరాత్రి! ఈ సమయానికే దెయ్యాలు సంచరిస్తాయన్న మాట జ్ఞప్తికి వచ్చింది అనిర్వచనీయమైన భయం వేసింది ఛీ ఛీ ఎంత పిరికి వాణ్ణి అయిపోయానని తన్ను తానే మందలించుకున్నాడు కండ్లు మూశాడు. స్టేషన్నుంచి ఊరుకు నడిచి వస్తున్నప్పుడు కనిపించిన దృశ్యం మళ్ళీ కనబడింది దాన్ని తొలిగించడానికి ప్రయత్నించినా సాధ్యం కాలేదు రంగయ్య చెప్పిన కథ ఎంత విషాదకరమైంది. మాధవరా వెంత దుర్మార్గుడు అటువంటి వాళ్ళు డాకర్ వృత్తికే కళంకం తెచ్చేవాళ్ళు అతను ఎప్పటికైనా తగిన శిక్ష అనుభవించాలి.




ఒకానొక 'మంత్రసాని' గోదురు కప్ప ఉంది. ఇది యూరపులో ఉంది. అయితే ఈ మంత్రసాని నిజానికి మగది. ఈ పేరుకు కారణం తండ్రి గోదురు కప్ప ఎంతో సంతాన తాపత్రయం చూపుతుంది. సుమారుగా 50 గుడ్లని రెండు 'కాళ్లకి' ఉంచి వెనక జతకాళ్లకి చుట్టేసు కొంటుంది.

మగజాతి కిది అవమానమని కాబోలు, కనబడకుండా రాళ్లల్లో దాచి పెట్టుకొంటుంది. అంతగా గుడ్లు ఎండిపోతూంటే, చీకటి పడ్డాక, బయటకు వచ్చి నీళ్లల్లో గుడ్లు తడుపుకొంటుంది. 3 వారాల తరవాత పిల్లలు బయట కొస్తా యనగా నీళ్లల్లో ప్రవేశించి, పిల్లలను వదిలి, తన బాధ్యత, బరువు వదుల్చుకొంటుంది !

సురినమ్ గోదురు ఇంకా చిత్ర మైంది. ఇది దక్షిణ అమెరికాలో ఉంది. తల్లి వీపు మెత్తగా వేలు పెడితే కూరుకుపోయే దూది లాగా తయారవుతుంది. దానిపైన గుడ్లని ఒక వరస మందంలో తల్లిదండ్రులే పేరుస్తాయి. అవి అక్కడ అతికి క్రమంగా గోతులు చేసుకొని లోపలికి దిగిపోతాయి. పైన మూతలు కూడా తయారవతాయి. ఆ గదుల్లోపల ఎదిగి చిరు గోదురులు తయారయి, మూతలు తోసుకొని, బయట పడతాయి.

చూడ్డానికి సురినమ్ చిత్రంగా ఉంటుంది. త్రికోణాకారం తల, శరీరం అంతా బల్లపరుపుగా ఉంటాయి. నోటికోణం దగ్గర చర్మం కొంత పొడుచుకొని వస్తుంది. చేతి వేళ్లు చివర నక్షత్రం ఆకారంలో ఉంటాయి. అదిదానికి సున్నితమైన స్పర్శాంగం. పైగా పాపం దీనికి నాలుక లేదు! దంతాలు లేవు !

—జమ్మి కోనేటిరావు

# డాక్టర్ ! డాక్టర్ !

గుండె ఝల్లుమనింది! 'డాకర్! డాకర్' అనే పిలుపు వినబడింది. ఆరాత్రి వినబడిన కంఠ స్వరమే, కండ్లు తెరిచాడు. మంచం కిటికీ ప్రక్కనే వుంది. తొంగి చూచాడు. ఎవ్వరూ లేరు. మతి భ్రమ అని సమాధానం చెప్పుకున్నాడు.

"డాకర్! డాకర్"

ఈ మారు పిలుపు సమీపం నుంచి వచ్చింది.

"డాకర్. మాధవ్, నా కోసరం మళ్ళీ వచ్చావా"

ఆమాటలు వినబడినంతనే ఒక స్త్రీ ఆకారం ప్రత్యక్షమైంది సన్నగా పొడుగ్గా వుంది తెల్ల చీర. తల విరబోసుకుంది. ముఖం స్పష్టంగా అగుపడింది సహజసుందరమైన ఆముఖం ఎందుకో వికృతంగా ఉంది దుర్భరమైన బాధ పడుతున్నట్లు తోచింది.

ప్రభాకర్ దేహం చెమటతో తడిసిపోయింది. తదేక దృష్టితో చూస్తున్నాడు తటాలున మంచం దిగి లేచాడు. గది తలుపు తెరిచి రంగయ్యని, లేపాలెనని అనుకున్నాడేమో కాని వీలుకాలేదు. ఆ అమానుష ఆకారం గదిలో ప్రవేశించి ఎదురుగా నిలుచుంది. తలుపు గడియ తీయకుండా ఎలా ప్రవేశించింది. భయంతో నిశ్చేష్టు డయ్యాడు.

అయ్యో ఆ వ్యక్తి తన మీదికి వస్తూ వుంది చేతులు పైకెత్తుకొని, "నన్నూ నా బిడ్డనీ, మన బిడ్డనీ హతం చేశావు కదూ నిన్ను బ్రతక నిస్తానా" అనే తీవ్రమైన పలుకులకు జవాబు ఇయ్యలేకపోయాడు ప్రభాకర్ నేను మాధవరావు కాదని .

ఎత్తిన చేతులు రెండూ తన కంఠాన్ని చుట్టి నట్లయింది ఒక వెర్రికేక వేసి స్పృహ తప్పి పడిపోయాడు.

ఉదయం రంగయ్య లేచి కాలకృత్యాలు తీర్చు కొని డాకర్ పడకగది దగ్గిరకి వచ్చాడు తలుపు మూసి వుంది. డాకర్ ఇంకా లేవలేదేమోనని, మిగతా గదులన్నింటినీ శుభ్రం చేశాడు మళ్ళీ వచ్చాడు పడకగదికి ఇంకా తలుపు మూసే వుంది. బాగా తెల్లవారింది ఇంకా నిద్ర పోతుంటాడా అని సందేహం కలిగి కిటికీలో నుంచి చూచాడు. డాకర్ మంచం మీద లేడు

ఆ అదేమిటి డాకర్ నేల మీద పడి వున్నాడు. ఏమైందో? తలుపు తట్టాడు రంగయ్య డాకర్ లేవలేదు త్వరగా వెళ్ళి హాస్పిటల్ దాటి మూడో ఇంట్లో కాపరం వున్న కంపవుండర్ని వెంట బెట్టు కొని వచ్చాడు డాకర్, నేల మీదే ఉన్నాడు

ఇద్దరు చేరి బలవంతంగా తలుపు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించారు. డాకర్ విగతజీవు డైనట్లు తీర్మానానికి వచ్చారు.

నిజమే, డాకర్ పరలోకానికి వెళ్ళిపోయాడు, కక్కిన రక్తం కాలవలు గట్టింది.

తర్వాత ఎవ్వరూ ఎప్పుడూ కస్తూరి దెయ్యాన్ని చూడలేదు. ●